## సమైక్యతే మానవాలి మనుగడకు పునాధి

### ఇఫ్తార్ విందులో ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్


ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు

బత్తలపల్లి, ఏప్రిల్ 13 ప్రభాత వార్త : సమాజంలో మానవాలి మనగడ చెందాలంటే అన్నివర్గాల సమైక్యతే ప్రాధాన్యంగా వుండాని ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు అన్నారు. గురువారం రాత్రి మండలకేంద్రంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. లనంతరం చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో అన్ని కులాలు, మతాలు సమానమేనన్నారు. అందరూ అభివృద్ధి చెందాలంటే సమైక్యంగా జీవించడం అలవరచుకోవాలన్నారు. పరస్పర సహాకారంతో అభివృద్ధి చెందవచ్చున్నారు. ఏ మతం వారు ఆ మతం వారితో పాటు ఇతర మతాల వారిని గౌరవించుకుని, మానవతా విలువలతో సత్రప్వర్తనతో మెలగాలన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో భక్తి భావంతో ఉపవాస దీక్షలు చేపడతారన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే ముస్లింలకు పెద్దపీట వేశారని, ఇప్పుడు ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింం సోదరులకు సముచిత గౌరవం కల్పిస్తున్నారన్నారు. గ్రామంలో పార్టీ నాయకులు కూడా ముస్లంలకు ఏ సమస్య వచ్చినా అండగా వుంటారన్నారు. ముస్లిం సోదరులకు స్వయంగా వడ్డించారు. అనంతరం చైర్మన్‌తో పాటు జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధ, ఎంపిటిసి కోటి నరేష్, ఉప సర్పంచ్ కోటి గోపినాథ్‌లను ముస్లిం సోదరులు ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ కరీంసాబ్, మైనార్టి సెల్ అధ్యక్షులు బాబ్‌జాన్, టైలర్ బాబా, జిక్రియా, వైసిపి నాయకులు ఈడిగ కాశప్ప తదితరులు వున్నారు.

## పరీక్షా కేంద్రాల తనిఖీ


పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

రామగిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం ఎంపిడిఓ ఆజాద్, తహశీల్దారు నారాయణస్వామిలు తనిఖీ చేశారు. కెజిబివి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాలను వారు విడివిడిగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ అక్కడ ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై చీఫ్ సూపరింటెండెంట్‌లతో ఆరాతీశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా జరుగుతున్నట్టు వారు తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం

రామగిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహజంచుకుందామని టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్ధయర్శి మారుతిప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షులు శ్రీధర్‌నాయుడులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి వేడుకలకు మండలంలోని టీడీపీ నాయకులు, కమిటి సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, పరిటాల అభిమానులు తప్పక హాజరు కావాలన్నారు.

## మట్టి నామూనాల సేకరణపై ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ


మట్టి నమూనాలను సేకరిస్తున్న వ్యవసాయ సిబ్బంది

రామగిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మట్టి నమూనాల సేకరణపై రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఓ మురళీకృష్ణ, ఎంపీఈఓ రామ్మోహన్‌లు మట్టినమూనా సేకరణ విధానం గురించి శిక్షణ ఇచ్చారు. పొలాల్లో మట్టిని ఏ విధంగా సేకరించాలి, పరీక్ష కోసం ప్రయోగశాలకు సేకెరించిన మట్టిని ఏ విధంగా పంపాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న వాటిపై సిబ్బందికి సూచించారు. మట్టి నమూనా పరీక్షలు చేయించి అందుకు తగిన విధంగా మందులు వేసుకుంటే పంటలు ఏ విధ:గా దిగుబడులు వస్తాయో తెలియజేశారు.

## అన్ని వర్గాల అభివృద్దే జగనన్న లక్ష్యం

### ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి

బత్తలపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలోకి రావాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పాతవూరులో నువ్వే మా నమ్మకం జగనన్న అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గత ప్రభుత్వన పాలనను, ఈ ప్రభుత్వ పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఆ సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి కేతిరెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. అనంతరం లబ్ధిదారులతో ప్రశ్నలు అడిగి వారి అనుమతితో స్టిక్కర్లను వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అక్కిం కాశమ్మ, కో ఆప్షన్ మెంబరు కరీంసాబ్, ఈడిగ కాశప్ప, వాలంటీర్లు, గృహసారధులు వున్నారు.

## మోపిడిలో 2వ రోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

### -హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


అభివృద్ధి సంక్షేమ పథకాల లబ్దిను వివరించే బ్రోచరుల పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : వంండల వరిది లోని మోపిడి గ్రామంలో గురువారం 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లా గడిచిన నాలగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బ్రోచర్లను పంపిణీ చేసి సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి లబ్దిదారులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పాదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దప్ప, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, వైసీపీ నాయకులు సి.పి.వీరన్న, మూలగిరిపల్లి ఓబన్న, ఆమిద్యాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద.. బీజేపీని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం!

### -నేటి నుండి 30 వరకు ఊరూరా ప్రచారభేరి
### -పోస్టర్లను విడుదల చేసిన సీపీఐ, సీపీఎం


ప్రచారభేరి పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో ఈనెల 14వ తేదీ రాజ్యాంగ నిరా ్మత డా॥బి.ఆర్.అంబేద్కర్ జయంతిరోజునుండి 30వతేదీ వరకు జరిగే ఉమ్మడిగా ప్రచారభేరి కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని సీపీఐ, సీపీఎం పార్టీలు పిలుపునిచ్చాయి. పట్టణంలోని స్థానిక ఐదుకల్లుసదాశివన్ భవనంలో గురువారం వారు ప్రచారభేరి వాల్‌పోస్టర్లను విడుదలచేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి కె.మనోహర్, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, సీపీఐ సీనియర్ నాయకులు రమణప్ప తదితరులు మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత, రాజ్యాంగ విలువల పరిరక్షణ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ, కార్పొరేట్ దోపిడికి చెల్లుచీటి, రాష్ట్రాభివృద్ధి, సామాన్య ప్రజల రక్షణే ప్రధాన కర్తవ్యంగా పాదయాత్రలు, ప్రచార సభలు ఊరూరా నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయమిదన్నారు. మోడీ, అమిత్‌షాల నాయకత్వంలో బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండవలసిన ప్రజలమధ్య మత విద్వేషాలు రాజేస్తున్నాయన్నారు. మరోవైపు అదానీ, అంబానీలాంటి అతిసంపన్నులకు దేశసంపదను దోచిపెడుతున్నారని వాపోయారు. ప్రశించే ప్రతి ఒక్కరినీ నిరంకుశంగా అణచివేస్తున్నారని నాడు అనేమంది త్యాగధనులు బ్రిటీష్ వలస పాలను ఎదురించి తరిమికొట్టి మనకు స్వాతంత్రం తెస్తే నేడు అదే స్వాతంత్ర్యం పెను ప్రమాదంలో పడిందన్నారు. దానిని కాపాడుకోవడానికి మనం ఆనాటి జాతీయోద్యమ స్ఫూర్తితో మళ్లీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు తలారి మల్లికార్జున, సుల్తాన్, రమేష్, నారాయణమ్మ, నాయకులు మల్లేసి, రమణ, నబి, మల్లి, వన్నూరు, మహిళా సమాఖ్య నాయకులు వన్నూరమ్మ, నాగలక్ష్మి, సీపీఎం నాయకులు శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

## వింత జబ్బులతో కోతులు కుప్పలుగా మృతి..సంఖ్య 50కి చేరుకుంది


వింత రోగాలతో ప్రతిరోజు పదికిపైగాకోతులు మృతి

మడకశిర టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మడకశిర పట్టణంలో విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. వారం రోజుల నుంచి ప్రతి రోజు 10 కోతులు చొప్పున ఇప్పటికి సుమారు 50 కోతులు మృతి చెంది పడి ఉన్నాయి. వానరాలకు ఏదైనా వింత రోగాలు వచ్చి మృతి చెందుతున్నాయి అంటూ స్థానికులు తెలుపుతున్నారు. కదల్లేని స్థితిలో ఉన్న కొన్ని వానరాలకు బిస్కెట్లు, నీళ్ల అందజేసినా, అవి తీసుకునే స్థితిలో లేవు అంటూ ప్రజలు వాపోతున్నారు. వాటి పక్కనే మరికొన్ని కోతులు అపస్మారక స్థితిలో పడి ఉన్నాయి. ఈ ఘటన స్థానికంగా అలజడి రేపుతోంది, ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని మృతి చెందుతున్న కోతులను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

## సిపసిఎస్‌ల ప్రైవేటీకరణను వ్యతిరేకించండి

### - 17న ధర్నా విజయవంతం చేయండి
### - జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ


జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ

పెనుకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : వ్యవసాయ పరపతి సహకార సంఘాల ప్రైవేటీకరణను వ్యతిరేకించండి అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆంజినేయులు, ప్రధాన కార్యదర్శి హరికృష్ణలు పిలుపునిచ్చారు. గురువారం వారు ప్రకటన విడుదల చేశారు. ఛాయా పరపతి సహకార సంఘాలలో 50 శాతం వాటాలను ప్రైవేటుకు కట్టబెడుతూ వైసీపీ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందన్నారు. 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టానికి సవరణలు చేసి చట్టాన్ని అమలు చేస్తోందన్నారు. రైతు భరసా కేంద్రాలను సహకార సంఘాలలో విలీనం చేస్తూ 1964 చట్టంలో 115(ఇ) క్షయనాన్ని చేర్పిందని వివరించారు. వీటిని తక్షణం రద్దు చేయాలని ఏప్రిల్ 17న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని పిఎసిఎస్ ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మిషన్ వాత్సల్యకు.. సమయాన్ని పొడిగించండి

అగళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం నూతనంగా మిషన్ వాత్సల్య పథకాన్ని అనాధ పిల్లల కోసం ప్రవేశ పెట్టింది. చివరి తేదిని ఈ నెల 15గా నిర్ణయించడంతో దరఖాస్తు దారులు వందల మంది మండలంలో ఉన్నారు. ఈ పథకం ఉద్దేశ్యం 0-18 సంవత్సరాలు వయస్సు ఉండి చదువుతున్న పిల్లలకు తల్లిదండ్రులు మృతి చెందితే. లేదా తల్లికానీ, తండ్రికానీ మృతి చెందిన పిల్లలు చదువుతుండగా అలాంటి వారికి నెలకు 4వేల ప్రకారం కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకం కింద సాయం చేయడానికి నిర్ణయించింది. కానీ సమయం తక్కువ ఉండటంతో ఆ తేదిని పొడిగించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన తహాశీల్దారు

అగళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : 10వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను తహశీల్దారు జీలాని, ఆర్ఐ గుర్రన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. అగళి ఉన్నత పాఠశాల, కెజిబివిలో జరుగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ లావణ్య, ఏఎస్ఐ బషీర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రోడ్డుప్రమాదంలో బస్సు.. ద్విచక్ర వాహనం ఢీ

### - ఒకరు మృతి - మరొకరి పరిస్థితి విషమం
### - సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ లావణ్య


రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన దృశ్యం

అగళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని ముత్తేపల్లి-ఇనగలూరు సమీపంలో గురువారం 4గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డుప్రమాదంలో అగళి పక్క నుంచి వెళ్తున్న ఆర్టిసి బస్సుకు రొళ్లపక్కనుంచి ద్విచక్ర వాహనంలో వస్తున్న వాహనం ఆర్టిసి బస్సు రెండు ఢీ కొనడంతో కరిదాసనపల్లికి చెందిన ఇద్దరికి కాళ్లు.. చేతులకు, తలకు బలమైన గాయాలు తగిలాయి. వీరిని హుటాహుటిన రొళ్ల ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బసవరాజు (22) మృతి చెందాడు. అతివేగమే ప్రమాదానికి కారణమని అంటున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ లావణ్య, హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.

## స్టిక్కర్ వద్దంటే చితకబాదారు

### - శ్రీ సత్యసాయి జిల్లాలో పెనుకొండ వైసీపీ నాయకుల దాష్టికం


వైకాపా నాయకుల దాష్టికంపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

పెనుకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

జగనన్నే మా నమ్మకం.. జగనన్నే మా భరోసా స్టిక్కర్ తమ ఇంటికి అతికించవద్దని అడ్డు చెప్పినందుకు వైసీపీ నాయకులు గిరిజనులపై దాడి చేశారు. ఈ ఘటన పెనుకొండ మండలం కొండంపల్లిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. జగనన్నే మా నమ్మం పేరిట గ్రామంలో వైసీపీ నాయకులు ఇంటింటికీ స్టిక్కర్లు అతికించడానికి బుధవారం రాత్రి వెళ్లారు. ఈ నేపథ్యంలో గిరిజన శ్రీరామ్ నాయక్, అకిలి బాయ్ ఇంటి వద్దకు మాజీ సర్పంచు అంజేనాయక్ ఆధ్వర్యంలో బాబురెడ్డి, హనుమంతనాయక్ తదితరులు వెళ్లారు. ఈ సందర్భంగా తమ ఇంటికి స్టక్కర్ అతికించొద్దని దంపతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సంక్షేమ పథకాలు అందుతున్నందున జగనన్న స్టిక్కర్ ఉండాల్సిందేనంటూ వైసీపీ నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గత ప్రభుత్వం హయాంలో వస్తున్న రూ.3వేల పెన్షన్‌ను రూ.5వేలు చేస్తామని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ తమకు హామీ ఇచ్చారని, ఇంత వరకు అమలు చేయలేదని ఇప్పుడు స్టిక్కర్ ఎలా అతికిస్తారని వారిని ప్రశ్నించారు. ఆగ్రహంతో ఊగిపోయిన వైసీపీ నాయకులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ క్రమంలో శ్రీరామ్‌నాయక్, అచ్చాబాయి, వారి కుమార్తెపై సుమలత భాయ్ (దివ్యాంగురాలు)పై వైసీపీ నాయకులు దాడి చేశారు. తమను అసభ్యకరంగా దూషించారని, దుస్తులు చించేసి బంగారు చైన్ లాక్కెళ్లారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచు శ్రీనివాసులు బాధితులకు అండగా నిలిచారు. అనంతరం గురువారం పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఎస్సై రమేష్‌బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్సైతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా జగన్ అన్న మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇంటింటికీ తిరిగి స్వచ్చందంగా ఇంటి యజమాని ఒప్పుకుంటే స్టిక్కర్ అంటించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. రాత్రి సమయంలో ఇంటింటికీ తిరుగుతూ భయపెట్టి స్టిక్కర్లు అంటించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఒప్పుకోకపోతే దాడులు చేస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలలో కులాలపై చిచ్చుపెట్టి ఘర్షణలకు పాల్పడేలా చేస్తున్నారన్నారు. విచారణ చేసి కేసు నమోదు చేస్తానని వారికి ఎస్సై తెలిపారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ


యువగళం పాదయాత్రలో పాల్గొన్న ఈరణ్ణ

మడకశిర ఏప్రిల్ 13 ప్రభాతవార్త;

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర లో గురువారం మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ వారి కుమారుడు డాక్టర్ సునీల్ పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పాదయాత్ర ముగింపు వీడ్కోలు పలుకుతూ కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో మాజీ ఈరణ్ణ పాల్గొని సంఘీభావం తెలిపారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న హనుమంతరాయుడు

మడకశిర ఏప్రిల్ 13 ప్రభాతవార్త;


ప్రజలతో మాట్లాడుతున్న రేకులకుంట హనుమంతరాయుడు

మండల పరిధి లోని రేకుల కుంట గ్రామం లో గురువారం చేపట్టిన మాన మ్మకం నువ్వే జగన్ కార్యక్ర మంలో రేకుల కుంట హనుమంతరాయుడు సచివాలయ కన్వీనర్ హరీష్‌తో కలసి గడప గడపకు వెళ్లి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన గురించి అడిగి తెలుసుకొన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్దిదారులకు తెలియజేస్తూ అన్ని పథకాలు సక్రమంగ అందుతున్నాయా అని అడిగి తెలుసుకొన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందిస్తున్న జగన్‌ను మరలా ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని రేకులకుంట హనుమంతరాయుడు ప్రజలను కోరారు.

## గడేకల్లు గ్రామంలోని దేవాలయ భూములను కౌలుకు ఇవ్వడానికి త్వరలో బహిరంగ వేలాలు

### - ఆలయాల కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

విడపనకల్లు మండల పరిధిలోని గడేకల్లు గ్రామంలోగల శ్రీ రామేశ్వర, బసవేశ్వర, ఆంజనేయ, ఓబులేశ్వరస్వామి ఆలయ భూములను కౌలుకు ఇవ్వడానికిగాను త్వరలోనే దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని గ్రూప్ టెంపుల్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. ఆలయ భూములను అదే గ్రామానికి చెందిన కొందరు అక్రమంగా సాగు చేసుకొంటూ దేవస్థానానికి గుత్తలు కూడా సక్రమంగా చెల్లించకుండా తీవ్ర నష్టాన్ని కలుగజేస్తున్నారన్నారు. దీంతో ఆలయంలో దూప, దీప, నైవేద్యానికి, పండుగల సమయాల్లో కార్యక్రమాల నిర్వహణకు నిధులులేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. పంటలు పండించుకొని ఆదాయం తీసుకుంటున్నవారు గుత్తలు చెల్లించకుండా ఆలయానికి నష్టం కలిగిస్తున్నారని వాపోయారు. దేవాదాయశాఖ అనుమతులు లేనిదే ఎవ్వరు కూడా భూములలోకి ప్రవేశించి సాగుకు ఉపక్రమించరాదన్నారు. ఎవరైనా సాగుకు యత్నిస్తే వారిపైన కేసులు నమోదు చేయించి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు వివరించారు.

## వైభవంగా శ్రీశనీశ్వరస్వామి మండలపూజ కార్యక్రమం


హోమం నిర్వహిస్తున్న దృశ్యం


అలంకరణలో శ్రీశనీశ్వరస్వామి

అమరాపురం, ఏప్రిల్ 13 ప్రభాత వార్త :

మండలంలోని బసవనపల్లి గ్రామంలో వెలసిన శ్రీశనీశ్వరస్వామి దేవాలయంలో మండల పూజా కార్యక్ర మాన్ని గురువారం భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున ఆలయ అర్చకులు భోజరాజు, కమిటీ సభ్యులు శివకుమార్, తదితరులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో శివరంశర్మస్వామీజీ ఆధ్వర్యంలో అభిషేకాలు, విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నవగ్రహపూజ, కలశపూజ, హోమాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు. స్వామివారి మూలవి గ్రహాన్ని విశేషపూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వందలాది మంది భక్తులకు బసవనపల్లి గ్రామానికి చెందిన దాసరి హెచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ప్రతి ఇంటి నుండి మహిళలు స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూలహారతి ఉత్సవాలను నిర్వహించారు.

## ఈబిసి నేస్తం లబ్దిదారుల సంబరాలు


జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వైసీపీ నాయకులు, లబ్దిదారులు

కనగానపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండలంలోని తగరకుంట గ్రామంలోని సచివాలయంలో గురువారం ఈబిసి నేస్తం అందుకున్న లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపిటిసి నలపగారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అగ్రవర్ణ పేద మహిళలకు 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలలోపు ఉన్న వారికి ఈబిసి నేస్తం పథకం ద్వారా మహిళలకు 15 వేల రూపాయలు అందించడం చారిత్రాత్మక విషయమన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం కూడా మహిళలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్పా ఎలాంటి పథకాలు ఇవ్వకుండా మహిళలను నట్టేట ముంచాడని అన్నారు. మహిళ పక్షపాతి ఆయన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు భాగంగా ఈ పథకం అమలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ చైర్మన్ బయ వెకటరాముడు, సచివాలయం కన్వీనర్ ప్రభంజన్‌రెడ్డి, మండల వైసీపీ ఎస్టీ సెల్ నాయకులు సోమేనాయక్, నాయకులు వడ్డీ ముత్యాలు, వడ్డీ రాము, ఈబిసి నేస్తం మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అందుబాటులోఉన్న వనరులతోనే గొప్పగా విధులు నిర్వర్తించాం


పరేడ్ మైదానంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్


సభను ఉద్దేశించి మాట్లాడుత్ను దృశ్యం

### -సత్యసాయి జిల్లాను మరవలేను -ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లాలో అందుబాటలో ఉన్న వనరులతోనే పోలీస్ యంత్రాంగం గొప్పగా విధులు నిర్వర్తించడం జరిగిందని బదిలీపై వెళ్ళిన ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఐపిఎస్‌ల బదిలీల్లో భాగంగా ఆయనను విజయవాడ రైల్వే ఎస్‌పిగా బదిలీ చేసిన విషయంవిధితమే. ఈ మేరకు ఆయనను వీడ్కోలు పలుకుతూ గురువారం పుట్టపర్తి పరేడ్ మైదానంలో నిర్వహించిన వీడ్కోలు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన ఆయన అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ, నూతన శ్రీసత్యసాయి జిల్లాకు మొదటి ఎస్‌పిగా వచ్చి సంవత్సరం పాటు విధులు నిర్వర్తించడం జరిగిందన్నారు. ఈ సంవత్సర కాలంలోనే జిల్లాతో ప్రత్యేక అనుంబంధం ఏర్పడిందని, సిబ్బంది అందరి సహకారంతో విజయవంతంగా విధులు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు జిల్లా అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎఆర్ డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, లీగల్ అడ్వైజర్ ఎ.వి.సాయినాథ్ రెడ్డి, ఆర్ఐలు శ్రీశైలం రెడ్డి, టైటాస్, నారాయణ ఇతర ఆర్‌ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళంతో అధికార పార్టీనేతల్లో గుబులు

### - టిడిపి నేత సంగాసుధాకర్

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:


యువగళం పాదయాత్రలో నారాలోకేష్‌తో సంగా సుధాకర్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్రకు అనూహ్య స్పందన రావడంతో అధికార పార్టీ నేతల్లో గుబులు మొదలైందని పుట్టపర్తినియోజకవర్గం టిడిపి నేత పాముదుర్తి సంగా సుధాకర్ అన్నారు. శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో 9 నియోజకవర్గాల మీదుగా 23 రోజుల పాటు 303 కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్రలో నారాలోకేష్‌కు దారిపొడువునా జననీరాజనం పలికారన్నారు. దీంతో అధికారపార్టీ నేత్లో అలజడిమొదలైందని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధించి అధికారం చేజిక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఆయా నియోజకవర్గలలోని అధికార పార్టీఎమ్మెల్యేల అవినీతి అక్రమాలను ఎండగడుతూ, తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపుతున్నారన్నారు. సెల్ఫీ ఛాలెంజ్లతో వైసిపినేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని పలు సమస్యలపై నారాలోకేష్ స్పందిస్తూ అధికారంలోకి రాగానే ఈ ప్రాంత అభివృద్ధికి ఇతోదికంగా తోడ్పాటు అందిస్తానని వ్యాఖ్యానించడం హర్షించదగ్గ విషయమన్నారు. చివరి 23వ రోజున నారా లోకేష్ వెంబడి పాదయాత్రలో సంగాసుధాకర్ పాల్గొని ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి కర్నూలు జిల్లాలోకి అడుగిడిన సందర్భంగా ఘనంగానేతలు వీడ్కోలు పలికారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-152వ రోజుకు చేరుకున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి




ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామ సర్పంచ్, సంక్షేమ పథకాల స్టికర్లను అతికిస్తున్న ఎమ్మెల్యే

**నల్లచెరువు, ఏప్రెల్ 13, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉబిచెర్ల సచివాలయం పరిధిలోని ఉబిచెర్ల, నడిమిపల్లి, సుబ్బరాయునిపల్లి,నల్లజోడువారిపల్లి నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు పూలమాలలతో, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గత ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీధులలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలు అసైన్‌మెంట్ భూములను సాగులో ఉన్న వారికి ఇప్పించాలని కోరగా సంబంధిత తహసిల్దార్‌తో మాట్లాడి అర్హత కలిగిన వారికి అసైన్‌మెంట్ కమిటీలో పెట్టాలని సూచించారు. సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వేయించాలని, డ్యామేజ్ అయిన వాటిని పునరుద్ధరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత ఇంజనీర్‌తో వాటికి సంబంధించిన ఎస్టిమేట్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రికల్ పోల్స్ వేయించాలని అడగగా ఎలక్ట్రికల్ ఇంజనీర్‌తో మాట్లాడి రైతులకు ఎక్కడ పోల్స్ అవసరమో అక్కడ పోల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉబిచెర్ల నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న ఒక మహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని ఈ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి గడపను సందర్శించి వారికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం అలాగే వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకరాలు అందాలో తెలుసుకోవడం వాటికి తగ్గ పరిష్కార మార్గాలను వెంటనే అందజేయడం ద్వారా ప్రజలు ప్రభుత్వంపైన మరింత విశ్వాసం పెరుగుతున్నదన్నారు. ఇంతటి సాహసోపేతమైన కార్యక్రమం చేపట్టి జగనన్న ప్రజల మన్న,లు పొందుతున్నారు. ఇదంతా కూడా వారు ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల ద్వారానే ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామన్నారు. ప్రజల మనసును దోచుకొని ప్రజల గుండెల్లో నిలిచిపోయే ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని, వారికి ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపినారాయణస్వామి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సర్పంచ సమీవుల్లా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు ఘనంగా వీడ్కోలు

**యాడికి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



నారా లోకేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

యువగళం పాదయాత్ర అనంతపురం జిల్లాకు వీడ్కోలు పలుకుతూ కర్నూల్ జిల్లాకు తరలి పోతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను యాడికి మండల తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర యాడికి మండలంలో బాగా జరిగిందన్నారు. సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి, చవ్వా గోపాల్‌రెడ్డి, యాడికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, పెద్దపప్పూరు తెలుగుదేశంపార్టీ కన్వీనర్ గొర్తి రఘునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రి అర్బన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

పట్టణంలోని 15వవార్డులో బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు, నవరత్నాల గురించి ప్రజలకు వివరిస్తూ ఆయా కుటుంబాలకు ఏపి ప్రభుత్వ పథకాలు వర్తిస్తున్నాయో తెలియచేస్తూ వార్డులో వున్న సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని ఆయన అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారభేరి గోడపత్రికలు విడుదల



ప్రచారభేరి గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో గురువారం భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారభేరి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ రాష్ట్ర పార్టీల సిపిఐ, సిపిఎం పిలుపు మేరకు మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడండనే నినాదంతో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలపై ఏప్రిల్ 14 నుండి 30వతేదీ వరకు ప్రచార భేరి బిజెపి మతోన్మాద, కార్పోరేట్ అనుకూల, ప్రైవేటీకరణ విధానాలను తిప్పి కొడదామని రాజ్యాంగ ప్రజాస్వామిక హక్కులను ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం నిర్మాణంపై ద్రోహాన్ని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి ఏ.రమేష్, వ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సి.పెద్దిరాజు, చేతివృత్తిదారుల మండల అధ్యక్షులు సి.ఓబుళపతి, దేవరాజు, విజయ్, రామాంజినేయులు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఫయాజ్‌బాష

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

పట్టణంలోని ఫయాజ్‌బాష స్వగృహంలో పేదవారికి చీరలు, ఫ్యాంట్లు, షర్టులను బుధవారం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 2 వేల చీరలు, 200 మందికి షర్టులు, ఫ్యాంట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఫయాజ్‌బాష మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతూ వస్తున్నామన్నారు. అదేవిధంగా టివి పేషెంట్లకు పౌష్టికాహారం అందచేస్తున్నామని అలాగే ఎంతో మందికి ఉపయోగపడేలా శవపేటికలు అందచేశామని ఫయాజ్‌బాష తెలియచేశారు. ఈ కార క్రమంలో వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు షాషావలి, మహబూబ్‌బాష, అస్లాం, నబిరసూల్, రాజశేఖర్‌రెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుడిసెలు దగ్ధం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

**కదిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 206 సర్వే భూమిలో దళితులు గుడిసెలు వేసుకున్నారని, నిన్నటి దినం (బుదవారం) వైసీపీ నాయకులు దౌర్జన్యంగా గుడిసెలు దహనం చేయడంపై టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో గుడిసెలు దహనం చేసినా అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలు, అఖిల పక్షాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కారుల వద్దకు పోలీసులు చేరుకుని నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. వారు వినకపోవడంపై వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్‌బాబు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలోకి 100మంది చేరిక



పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న వైకాపా నాయకులు

**నల్లమాడ ఏప్రిల్ 13 ప్రభాతవార్త,**

మండల పరిధిలోని కొండకందతాండాకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 100మంది శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ వైకాపా పాలనలో విసుగుచెందిపోయారని, వైకాపాకు భవిష్యత్తు లేకుండ చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అమలు పలు సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి పార్టీలో చేరామన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ఒక్క చంద్రబాబునాయుడితో సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో రిటైర్డ్ సర్వేయర్ శేషు, నరసింహానాయక్, రంగానాయక్, దివాకర్‌నాయక్, వెంకటరమణ నాయక్, బొజ్జేనాయక్ పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కౌలురైతును ఆదుకోవాలి

**పుట్లూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



కాలిబూడిదైన పంటను పరిశీలిస్తున్న ఏపి రైతు సంఘం నాయకులు

మండలంలోని అర్కటిముల గ్రామానికి చెందిన దళిత కౌలు రైతు రామాంజినేయులు కుటుంబానికి నష్ట పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అర్కటివేముల గ్రామానికి చెందిన రామాంజినేయులు భూమిని కౌలుకు తీసుకుని దాదాపు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి మొక్కజొన్న పంట సాగుచేశాడన్నారు. అయితే పంట కోసి నూర్పిడి కోసం కంకులను కల్లములో వుంచడం జరిగిందన్నారు. కాని బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మొక్కజొన్న కంకులకు నిప్పుపెట్టడంతో చేతికి వచ్చిన పంట దగ్ధమైందన్నారు. దీంతో పెట్టుబడి లక్ష రూపాయలు నష్టపోవడం జరిగిందన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కౌలురైతు కుటుంబానికి నష్టపరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివారెడ్డి, రైతు సంఘం నియోజకవర్గం సహాయ కార్యదర్శి అరటివేముల గోపాల్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రైతు సంఘం నియోజకవర్గం నాయకులు కుళ్లాయప్ప, అరటివేముల కుళ్లాయప్ప, కౌలురైతు రామాంజినేయులు పాల్గొన్నారు.

## వసతిదీవెన బకాయిలు విడుదల చేయండి



రైటప్ : ఎబివిపి : మాట్లాడుతున్న అఖిల్‌కుమార్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

ప్రభుత్వం వసతిదీవెన బకాయిలు విడుదల చేయాలని ఎబివిపి జిల్లా కన్వీనర్ అఖిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వతేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు రావడాన్ని ఎబివిపి స్వాగతిస్తోందన్నారు. కాని ముందుగా ముఖ్యమ ంత్రికి తెలియచేయడం ఏమనగా గత 3 సంవత్సరాల నుండి అర్హులైన విద్యార్థులందరికి వసతిదీవెన కేవలం 1 విడత నగదును మాత్రమే విడుదల చేసి పూర్తిగా వసతిదీవెన నగదు విడుదల చేశామని ప్రచారాలు కొనసాగిస్తున్నారని కావునా ముందు గత సంవత్సరంలోని వసతిదీవెన బకాయిలను విడుదల చేసి జిల్లా పర్యటనకు రావాలని లేకుంటే ముఖమంత్రి పర్యటనను అడ్డుకుంటామని ఆయన తెలియచేశారు.

## చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



బహుమతులు ప్రధానం చేస్తున్న రామసుబ్బారెడ్డి

**కదిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ ట్యాలెంట్ సెర్చ్ ఒలంపిడ్ పరీక్షల్లో విజయప్రభంజనం మారుమ్రోగించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అనంతపురం జోన్ ఏజిఎం సుబ్బారెడ్డి గురువారం బహుమతులను ప్రధానం చేశారు. జాతీయ స్థాయిలో రెండవ బహుమతి ఫైర్ బోల్ట్ స్మార్ట్ వాచ్‌ను 5వ తరగతికి చెందిన హరిప్రీత్‌రెడ్డి, 3వ బహుమతి కింగర్బ్ ఎంటిఓ ఫోర్టబుల్ స్పీకర్ 6వ తరగతికి చెందిన రిషిత గెలుపొందారు. గోల్డ్ మెడల్ 73 మంది, గోల్డ్ అండ్ మెరిట్-47 మంది, మెరిట్ 115 మంది, స్పెషల్ ప్రైజ్ 7 మంది విద్యార్థులు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరిత, డీన్ చిరంజీవి, ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు అమ్మాజాన్, తేజశ్విని, ఇంద్రజ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## భూసార పరీక్షల నమూనాలపై శిక్షణ తరగతులు



భూసార పరీక్షలు నిర్వహిస్తున్న ఏఓ భారతి

**నల్లచెరువు, ఏప్రెల్ 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో భూసార పరీక్ష నమూనాలపైన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంను ఏఓ భారతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూమిపట్టి నమూనాల యొక్క ప్రాముఖ్యత మరియు వాటి ఉపయోగాలు గురించి ఆర్‌బికే సిబ్బందికి తెలియజేశారు. భూసార పరీక్షలు ఖరీఫ్ సీజన్‌కి ముందుగా పరీక్ష జరిపి పోషక విలువలు తెలుసుకొని వాటికి అనువుగా కావాల్సిన మోతాదులో ఎరువులు వేసి పంట పెట్టుబడి తగ్గించుకోవాలని రైతులకు తెలియజేయాలని ఆర్‌బికే సిబ్బందికి తెలియజేశారు. అలాగే మట్టి పరీక్ష కోసం మట్టి ఎలా సేకరించుకోవాలో అని పొలంలో ప్రయోగాత్మకంగా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ కవిత, ఆర్‌బికే సిబ్బంది, యంపిఈఓలు పాల్గొనడం జరిగింది.

## మట్టినమూనా సేకరణపై శిక్షణ

**గార్లదిన్నె, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఏడిఏ వెంకటరాముడు



భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె మండలంలో భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వేసుకుంటే పెట్టుబడి ఖర్చులు తగ్గించ వచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎడిఎ వెంకటరాముడు తెలియజేశారు. గురువారం గార్లదిన్నె మండల పరిధిలో మట్టి నమూనా సేకరణ, పరీక్షలు, నేల ఆరోగ్యకార్డులపై ఆర్బికె సిబ్బందికి మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మట్టినమూనా సేకరణ, నేల సారవంతమైన శిక్షణ కార్యక్రమంలో రైతులకు తెలియజేశారు. ఎరువులపై అవసరమైన ఖర్చు తగ్గించవచ్చును. సూక్ష్మ పోషకాల లోపాలను తెలుసుకుని సవరణ చేయవచ్చును. సమస్యాత్మక నేలలను గుర్తించి సరిచేసుకోవచ్చును. భూమి భౌతిక లక్షణాలు తెలుస్తాయి. ఈ ఉపయోగాలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్ ఎఈఓ వి.స్రవంతి, విఎఎ, విహెచ్ఎ, ఎంపిఈఓ, రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు కర్జూర పండ్లు పంపిణీ



ముస్లిం సోదరులకు కర్జూరా పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**రాప్తాడు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రాప్తాడు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా కర్జూర్ పండ్లు అం దజేస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చెప్పారు. చెప్పి విధంగానే స్థానిక మండల నాయకులు, ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ జూటూరు శేఖర్ ద్వారా అన్ని గ్రామాలలోకి వెళ్లి ముస్లిం సోదరులకు పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండమీదపల్లి సర్పంచు పకీ ౽రప్ప, ఎంపిటిసి సూర్యనారాయణ, కొండారెడ్డి, వివేకానందరెడ్డి, సుబ్బరాయుడు, సోమశేఖర్‌రెడ్డి, బాబయ్య, నబీరసూల్, డీలర్ బాబయ్య, గ్రామ నాయకులు, సచివాలయం కన్వీనర్ ముస్లిం సోదరులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## పూలకుంటపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు

**అమడగూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండలంలోని పూలకుంటపల్లిలో బుధవారం వైసిపి నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు డాక్టర్ కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ సి ్టక్కర్లు అతికిస్తూ ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ కష్టకాలంలో వున్నా లోటు బడ్జెట్‌లో వున్న అందరికి సమయానికి జీతాలు, లబ్దిదారులకు పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ప్రకాష్‌రెడ్డి, ఎంపిటిసి సూర్యనారాయణ రెడ్డి, యువనాయకులు కొత్తకోట చక్రధరరెడ్డి, కడపల గోపాల్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఎనర్జీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ముస్కిన్, దొడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.



స్టిక్కర్ అందచేస్తున్న కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి

## మాన్యం భూముల బహిరంగ వేలాన్ని అడ్డుకుంటాం

**కదిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

ఈ నెల 15వ తేదిన నల్లచెరువు మండలంలోని పాలపాటిదిన్నె ఆంజినేయస్వామి ఆలయంలో నిర్వహించే శ్రీ ఓబులేశ్వరస్వామి మాణ్యం భూముల బహిరంగ వేలాన్ని అడ్డుకుంటామని ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు డబ్బాల శ్రీరాములు బేకరీ గంగాధర వివి రమణలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తలుపుల మండలంలోని గంజివారి పల్లిలోని ఓబులేశ్వరస్వామి మాణ్యం భూములు 45 మంది ఎస్సీ మహిళలకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేసి అధికారులు స్వాధీనం చేసిన తర్వాతే ఆ భూములు సాగు చేసుకుంటున్నామన్నారు. భూముల వివాదం రాష్ట్ర న్యాయస్థానంలో ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ భూములు చూపించకుండా వేలం నిర్వహించకూడదన్న న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందన్నారు. వీటన్నింటినీ లెక్క చేయకుండా దేవాదాయ శాఖ అధికారులు పదేపదే, వేలానికి రావడం, గ్రామాల్లో కక్షలు రేపుతున్నారని వారు పేర్కొన్నారు. దళితులకు ప్రత్యామ్నాయ భూములు చూపించే వరకు వేలం నిర్వహించ రాదని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు నాగరాజు, నారాయణప్ప, చిన్న అశ్వర్థప్ప, అంజి, గంగాద్రి, గురువయ్యలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతంపై కృతజ్ఞతలు తెలియజేసిన నారా లోకేష్



కృతజ్ఞతలు తెలియజేస్తున్న నారా లోకేష్

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా ముగించి అనంతపురం జిల్లా నుంచి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించడానికి ముందు వీడ్కోలు చెప్పి అభినందనలు తెలియజేసి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ అనంతపురం జిల్లాలో అనుకున్న దానికంటే ఎక్కువగా విజయవంతం చేయడం చాలా సంతోషంగా ఉందని అనంతపురం జిల్లా ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల చెంతకే.. సంక్షేమ పాలన

**శెట్టూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్ ఆదేశాల మేరకు గురువారం శెట్టూరు మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను చేపట్టిన ఎంపిపి లక్ష్మీదేవి సోమనాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు బొమ్మ జి.రమేష్, వైస్ ఎంపిపి చెవుల కిష్టప్ప, పోస్ట్ రామకృష్ణ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, ఆనిమేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లు వైసీపీ కార్యకర్తలతో కలిసి జగనన్నే మా భవిష్యత్తుక ఆర్యక్రమంను చేపట్టారు. మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న పాలనలో జరుగుతున్న మంచి గురించి అడిగి తెలుసుకుని గత ప్రభుత్వంకు ప్రస్తుతం మన జగనన్న సంక్షేమ పాలనపై వ్యత్యాసంను తెలుపుతూ జగనన్న పాలనపై ప్రజా అభిప్రాయాన్ని సేకరిస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు (పార్టీలకతీతంగా) అర్హులందరికీ అన్ని రకాలుగా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు వాలెంటీర్ వ్యవస్థ ద్వారా అందిస్తుందని భవిష్యత్తులో కూడా ఇంకా మంచి పాలన అందిస్తు ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేశారు.

## విఆర్‌ఓ వైద్యఖర్చుల కోసం దాతల సహాయం

**పుట్లూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండలంలోని కడవకల్లు విఆర్‌ఓ పెద్దన్న ఈ నెల 10వతేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం విదితమే. దీంతో అతన్ని మెరుగైన వైద్యం కోసం కర్నూల్ కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆయన పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలిస్తున్నారు. విఆర్‌ఓకు మెరుగైన వైద్యం అందించడం కోసం ఎవరైనా దాతలు ఆర్థిక సాయం అందించాలని బంధువులు కోరుతున్నారు. దీంతో స్పందించిన మండల ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి 20 వేల రూపాయలు, మిగిలిన దాతలు తమకు తోచిన వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు.

## సాయినాథునికి పంచామృతాభిషేకాలు

**యల్లనూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం విశేషపూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

